## చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా..



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ జక్కవెంకట్‌రెడ్డి

**పీర్జాదిగూడ,డిసెంబర్ 6:** చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేయర్, కమిషనర్ ఇస్లావత్ నమ్య ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో తడి, పొడి, హానికారిక చెత్తను వేరు చేసే సేకరణ నిర్వహణను ఎప్పుడికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పీర్జాదిగూడను వంద శాతం చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్‌లైసెన్స్‌ల ఫీజులను వసూలు చేయడంతో పాటు ట్రేడ్ లైసెన్స్‌లు పొందని వ్యాపారులకు లైసెన్సులు జారీ చేయాలని ఆదేశించారు. నగరంలో దోమల వ్యాప్తి చెందకుండా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు సన్మానం



**శామీర్‌పేట:** ఎమ్మెల్సీ కవితను తూంకుంట మున్సిపాలిటీ బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచార్య, రవీందర్‌గౌడ్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ రాజ్‌కుమార్‌యాదవ్, శ్రావణ్‌కుమార్, సుభాష్, సాయియాదవ్, దీపక్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజుయాదవ్ కవితను కలిసిన వారిలో ఉన్నారు.

# అధికారుల తీరుపై జడ్పీ చైర్మన్ ఆగ్రహం

- మండల సమావేశానికి అధికారుల గైర్హాజర్
- చర్యలు తీసుకోవాలని ఆదేశం



మూడుచింతలపల్లి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

**శామీర్‌పేట, డిసెంబర్ 6:** ప్రజల కోసం కనీసం 3 గంటల సమయం కేటాయించకపోతే ఎలాగని అధికారుల తీరుపై జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుచింతలపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సిన సమావేశం ఎంపీటీసీలు, అధికారులు రాకపోవడంతో11:30గంటలకు వాయిదా వేసేందుకు ఎంపీడీవో సూచన చేశారు. అప్పటికి ఒక్కొక్కరు వస్తుండడంతో సమావేశాన్ని తూతూమంత్రంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు మినహాయించి వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు సమస్యలు చెప్పడానికి ఇష్టపడలేదు. దీంతో చైర్మన్ మాట్లాడుతూ సమావేశానికి గైర్హాజరైన అన్ని శాఖ అధికారుల వద్ద వివరణ తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు.మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కానివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారిక, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వత్సలాదేవి, ఎంపీవో సునీత, ఎంఈవో వసంతకుమారి, ఎంపీటీసీలు హనుమంత్‌రెడ్డి, నాగరాజు, అఖిలేశ్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా,సర్పంచ్‌లు రవి, ఆంజనేయులు,లలిత, శిల్ప, కృషాకర్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, అధికారులు, పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, కౌన్సిలర్ మణికంఠా గౌడ్ తదితరులు

## హిందీలో అత్యుత్తమ ప్రతిభ

**జవహర్‌నగర్:** హిందీ భాషలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది అత్యుత్తమ ప్రతిభను కనబర్చి.. అవార్డును అందుకున్నారు. రైల్ నిలయంలో బుధవారం నిర్వహించిన హిందీ అధికారిక భాష కమిటీ ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ ఉద్యోగులు ఉత్తరాలు (కార్యాలయానికి సంబంధించి) రాసి, ప్రత్యేకతను కనబర్చి హైదరాబాద్‌లోని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రథమ బహుమతి అందుకున్నారని డీఐజీ అనిల్ మింజ్ తెలిపారు.



అవార్డును అందుకుంటున్న సీఆర్‌పీఎఫ్ అధికారులు

## ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 6:** ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ వర్క్స్, మండల పరిషత్ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని కాచవానిసింగారం, ప్రతాపసింగారం, చౌదరిగూడ, కొర్రెముల, నారపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, ఎంపీవో నంద కిశోర్, ఏవో బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి అదృశ్యం

**జవహర్‌నగర్,డిసెంబర్6:** బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... జవహర్‌నగర్‌లోని బీరప్పగడ్డలో బండారి సుధాకర్, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. పెద్ద కుమారుడు బండారి రాహుల్(12) స్థానికంగా 7వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 6న ఉదయం ఇంట్లో నుంచి ఫోన్ తీసుకొని బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో రాహుల్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కేసీఆర్‌ను కలిసిన మేడ్చల్ నాయకులు

**మేడ్చల్, డిసెంబరు 6:** ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్ చేసిన సందర్భంగా మేడ్చల్ నాయకులు బుధవారం మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లిలో కలిశారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్, కీసర మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **–మేడ్చల్ జోన్ బృందం, డిసెంబరు 6**



మేడ్చల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు




శామీర్‌పేట: మూడుచింతలపల్లిలో అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్న సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు



నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో నిర్వహించిన వర్ధంతిలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ నేతలు



జవహర్‌నగర్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రతినిధులు



మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు



బోడుప్పల్ గౌతమ్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ,తదితరులు



ఘట్‌కేసర్ రూరల్: కాచవాని సింగారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు

**PUBLIC NOTICE**

My client M/s. Vamshi Group Rep. by its MD. S. Mallesh, S/o. Late Mallaiah, R/o. Aliabad, Shamirpet Mandal, Medchal-Malkajgiri District entered into an Agreement of Sale Dated 05th day of December, 2023 with **Schedule-I:** 1. Mr. Maoz Sidhpurwala, S/o. Abbas, 2. Mohammed A. Sidhpurwala, S/o. Abbas, both are residents of 3-43-140, Plot No. 8, AOC Centre, West Mandapally, Willington Road, Mohammedi Enclave, Secunderabad for purchase of Plot bearing No. 183 part (East Side) in Survey No. 471, admeasuring 200 Sq.yards or 167.2 Sq.mtrs., situated at Aliabad Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District, bounded on the **North by:** Plot No. 194, **South by:** 60" Feet wide Road, **East by:** Plot No. 184, **West by:** West side of Plot No. 183 and with **Schedule-II:** Mr. Mazahir S. Lodhar, S/o. Saifuddin, residents of 265, 4th Block, 11th B, Main Koramangala, Bangalore for purchase of Plot bearing No. 183 part (West Side) in Survey No. 471, admeasuring 200 Sq.yards or 167.2 Sq.mtrs, situated at Aliabad Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District, bounded on the **North by:** Plot No. 194, **South by:** 60" Feet wide Road, **East by:** East part of Plot No.183, **West by:** Plot No. 182. The **Schedule-I and Schedule-II** Plot No. 183 in Survey No. 471, total admeasuring 400 Sq.yards or 334.4 Sq.mtrs., paid token advance and part payment of sale consideration.

If any person or persons having any claim, right, title or interest over the said property may contact the undersigned with relevant documents of title within (7) days hereof, failing which, my client will complete the transaction by executing Registered Sale Deed in his favour and the objections, if any, raised thereafter shall not be valid and deemed to have been waived.

**SRI CHINTALA YADAIAH,**
**REDDABOINA ANJAIAH,**
**CH. RAJU,** Advocates
#H.No. 23-78/11,15th Cross,
R.K. Nagar, Anandbagh,
Malkajgiri, Hyderabad.
**9849269006, 9701814442.**